## ఘనంగా అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమం

**కొల్చారం, జనవరి 4, ప్రభాతవార్త:**
కొల్చారం మండలపరిధిలోని రంగంపేట గ్రామంలోని శ్రీసంగమేశ్వర ఆలయంలో శనివారం అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 41రోజుల పాటు దీక్షచేపట్టిన అయ్యప్పస్వాములు దీక్ష పూర్తికావడంతో ఆలయప్రాంగణంలో అయ్యప్పస్వామికి ప్రత్యేకపూజలు, అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇరుముడి తలపైపెట్టుకుని శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. పూజా కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతారెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ అరిగె రమేష్‌కుమార్, మాజీ జెడ్పీటిసి పాశం శ్రీనివాస్‌రెడ్డి, ముత్యంగారి సంతోష్‌కుమార్, మాజీసర్పంచ్ బండి సుజాత రమేష్‌లు పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆలయప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, గ్రామప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నిషేధిత చైనా మాంజాను అమ్మినా, వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు

**-సిపి డా॥అనురాధ**

**సిద్ధిపేట, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** నిషేధిత చైనామాంజాను అమ్మినా,వినియోగించినా చట్ట ప్రకారం కఠినచర్యలు తప్పవని సిపి డాక్టర్ అనురాధ హెచ్చరించారు. శనివారం ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పు, పక్షుల కాళ్లకు,మెడలకు తట్టుకొని చనిపోయే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో చైనామాంజా విక్రయాలపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనామాంజాతో మనుషులతోపాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. చైనామాంజాతో తలెత్తే అనర్థాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. నైలాన్, సింథటిక్‌దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హానీచేస్తాయన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలమేరకు రాష్ట్రంలో చైనామాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. చైనామాంజా అమ్మినా, రవాణాచేసినా చర్యలు తప్పవన్నారు. చైనామాంజా విక్రయాలు జరిగితే వెంటనే డయల్ 100కు కాల్‌చేయాలన్నారు.

## నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**-సమీక్షాసమావేశంలో కలెక్టర్ మనుచౌదరి**



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

**హుస్నాబాద్ రూరల్, జనవరి 6, ప్రభాతవార్త:**
నియోజకవర్గపరిధిలో ప్రభుత్వం ద్వారా చేపట్టిన వివిధశాఖల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంచేయాలని జిల్లాకలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. శనివారం హుస్నాబాద్‌లోని సమీకృతభవన కార్యాలయంలో జిల్లాపరిధిలోని మండలాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమప్రగతి పనులపై వివిధశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ అభివృద్ధికి మంత్రిపొన్నంప్రభాకర్,ప్రభుత్వం ఎన్నోపనులను మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. ఆర్‌అండ్‌బి, నేషనల్ హైవే, మున్సిపల్ ఆర్‌డబ్ల్యూఎస్, ఇంజనీరింగ్‌శాఖల ద్వారా చేపట్టిన రహదారులు, భవనాలు, జిపి భవనాలు, డ్రైనేజీలు, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు త్వరగా పూర్తిచేయాలని, చివరిదశలో ఉన్న నిర్మాణాలను వెంటనే పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లసర్వే ఇంకా పూర్తికాని ప్రదేశాలలో వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్కతుర్తినుండి హుస్నాబాద్‌వరకు జరుగుతున్న జాతీయరహదారి పెండింగ్‌పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరామహిళాశక్తిపథకం లక్ష్యంమేరకు లబ్దిదారులకు లబ్ది చేకూర్చాలని, ఇందుకోసం ఎదురయ్యే సమస్యలను తమదృష్టికి తీసుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్‌లు, ఎంపిడివోలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## సర్వీస్ ఓరియంటేషన్‌కు ప్రతిరూపం రెవిన్యూ శాఖ

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేష్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 4, ప్రభాతవార్త:**
ఉద్యోగం పెద్దదా, చిన్నదా అనేది ముఖ్యం కాదు. బాధ్యతగా, క్రమశిక్షణగా విధినిర్వహణ కర్తవ్యంగా భావించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో గ్రూప్-4 ద్వారా జిల్లాలో 44మంది జూనియర్ అసిస్టెంట్‌లుగా ఎంపికకావడంతో విధి నిర్వహణపై వర్క్‌షాప్ ఏర్పాటుచేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపుకలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రెవెన్యూశాఖలో ఉద్యోగం సాధించడం చాలా గొప్పవిషయమని, తొందరలో వీరందరికీ ఉద్యోగ నియామకపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమపథకాలు అత్యంత చేరువలో మీపాత్ర చాలాముఖ్యమైందన్నారు. రెండే రెండు శాఖలు ఒకటిరెవిన్యూ, రెండోవరుసలో పోలీస్‌శాఖ అత్యంతకీలకంగా ఉండబోతాయని, ఇందులో ప్రజలకు అవసరాలనిమిత్తం రెవెన్యూశాఖ అత్యంతకీలకంగా ఉంటే, న్యాయపరమైన సమస్యలు భద్రతాచర్యలు పోలీస్‌శాఖ సమకూర్చుతుందని వివరించారు. జూనియర్ అసిస్టెంట్లుగా కొలువులుసాధించి భవిష్యత్తులో మీకున్న విద్యార్హతలతో పదోన్నతులు సాధించి మీరుచేస్తున్న శాఖకు, వృత్తికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతకుముందు వికారాబాద్ రిటైర్డ్ జాయింట్‌కలెక్టర్ సురేష్ పోత్‌ధార్ రెవిన్యూచట్టాలు, ఆర్టీఐయాక్ట్, సర్వీస్‌మేటర్స్, బాధ్యతగా కొలువులనిర్వహణ సంబంధిత అంశాలపై జూనియర్ అసిస్టెంట్‌లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లారెవిన్యూ అధికారి భుజంగరావు, కలెక్టరేట్ ఏవో యునస్, తహసీల్దార్ శ్రీనివాసచారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణకు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం



కలెక్టర్ వల్లూరు క్రాంతిని ఆహ్వానిస్తున్న సిజిఆర్‌ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, జనవరి 4, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలకేంద్రంలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేయనున్న స్వామివివేకానంద విగ్రహావిష్కరణకు, ఓపెన్ టూ ఆల్ క్రీడాపోటీలకు హాజరు కావాలని సిజిఆర్ ట్రస్ట్‌చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ చెన్నూరు రూపేష్‌లకు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఈకార్యక్రమానికి రావలసిందిగా కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి కుమార్ గౌడ్, నాయకులు పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను పంపిణీచేసిన ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, జనవరి 4, ప్రభాతవార్త:**
అర్హులైన వారికి సంక్షేమపథకాలు అందజేస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహీపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 125 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన 1కోటి 25లక్షల రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**-రోడ్డు భద్రతాప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**
**-రాష్ట్ర బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 4, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో రోడ్డుప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికీ రోడ్డు భద్రతాప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డుభద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్‌తో కలిసి రోడ్డుభద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్రప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డుభద్రత మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రతిశాఖను భాగస్వామ్యంచేస్తూ వినూత్నంగా ప్రజలకుచేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతాప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వపాఠశాలల్లో అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్‌క్వార్టర్‌లో భారీర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్‌శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతాప్రమాణాల కార్యక్రమాలు జరపాలని అన్నారు. రవాణాశాఖ, పోలీస్‌శాఖ, విద్యాశాఖ, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్‌శాఖాధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డుభద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాలవల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదాలలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డుప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్‌లో కూడా పెట్టేలా చూస్తామని అన్నారు. రోడ్డుభద్రత నియమాలను పాటించని వారిలైసెన్స్ రద్దుచేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్‌వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రతాప్రమాణాల కార్యక్రమాలకు విస్తృతప్రచారం ఉండాలని, స్థానికమంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రతాప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్‌లు పంపిణీ చేయాలని, మహిళా ప్రయాణికులసంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రవాణాశాఖ అధికారులు రోడ్డుభద్రత కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రతాప్రమాణాలపై పోటీపరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు అందించే ఆహారనాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీచేయాలని, ఆహారం సరఫరాచేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ ఉండొద్దని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా అధికారులతో సమావేశమై జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ రోడ్డుభద్రత కార్యక్రమాలు విజయవంతం చేయడానికి పటిష్టప్రణాళికల ద్వారా చర్యలు తీసుకుంటున్నామని. జిల్లాలో 33 బ్లాక్‌స్పాట్స్ గుర్తించడం జరిగిందని, ప్రమాదాల నివారణకు అధికారులు సమష్టిగా పనిచేయాలన్నారు. కళాశాలల్లో యువతకు రోడ్డుప్రమాదాలపై జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలు కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్, అవగాహనలేమితో డ్రైవింగ్‌చేయడం, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడంవల్ల ప్రమాదాలు జరుగుతాయని, ట్రాఫిక్‌రూల్స్ అతిక్రమించిన వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని, 2024 సంవత్సరంలో అధిక మొత్తంలో డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులు నమోదుచేయడం జరిగిందని, రోడ్డుభద్రత మాసోత్సవంలో పాల్గొని శాఖాపరంగా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఈఈ సర్దార్‌సింగ్, జిల్లావిద్యాశాఖాధికారి రాధాకృష్ణ, ఆర్టీసీ డిఎం సురేఖ, రెవిన్యూ, పోలీస్, రవాణా అధికారులతో పాటు మెదక్, రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్‌లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై కలెక్టర్ నజర్...!

**సిద్దిపేట నుండి హుస్నాబాద్ వరకు జరుగుతున్న పనుల పరిశీలన**



హుస్నాబాద్‌లోని జంక్షన్‌లు పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

**హుస్నాబాద్‌టౌన్, జనవరి 6, ప్రభాతవార్త:**
సిద్ధిపేట నుండి ఎల్కతుర్తి వరకు జరిగే జాతీయ రహదారిపనుల్లో కాంట్రాక్టర్, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గత సోమవారం నియోజకవర్గంలోని కోహెడమండలం సముద్రాల గ్రామానికిచెందిన యువకు డు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ మనుచౌదరికి ఫిర్యాదు చేయగా ఈవిషయాన్ని దృష్టిలో ఉంచుకున్న కలెక్టర్ శనివారం హుస్నాబాద్‌లో ఒకసమావేశానికి వస్తుం డగా మార్గంలో ఆగి, రోడ్డు పనులు జరుగుతున్న తీరును గురించి పరిశీలించారు. ఈసందర్భంగా పనిచేస్తున్న వారిని పనివివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఇంకా ఎన్నిరోజుల్లో పని పూర్తయ్యే అవకాశం ఉందని అడిగినట్లు తెలుస్తోంది. అయితే ఈవిషయం తెలుసుకున్న ఎల్కతుర్తినుండి సిద్ధిపేటవరకు జాతీయరహదారి పనుల వల్ల ఇబ్బందులుపడిన, పడుతున్న వాహనదారులు కలెక్టర్‌చొరవతో ఇప్పటికైనా పనులు త్వరగా పూర్తయే అవకాశం ఉంటుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకలెక్టర్ సామాన్యుడు జాతీయరహదారి విషయంలో ఇచ్చినఫిర్యాదులో ప్రజలుపడిన ఇబ్బందులు తెలుసుకున్న కలెక్టర్ దీనిపై దృష్టిపెట్టి స్పందించిన తీరుపై మేధావులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. అయితే ఈ జాతీయరహదారి కాంట్రాక్టర్, అధికారులపై యువడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ ఎప్పుడు జరుగుతుందో ఈరహదారి వల్ల నష్టపోయిన వారికి ఏవిధమైన సహాయం అందుతుందో వేచిచూడాల్సిందే. అయితే ఈవిషయం పక్కనపెడితే శని వారం హుస్నాబాద్‌కు చేరుకున్న కలెక్టర్ అంబేద్కర్ చౌరస్తా, కరీంనగర్ హైవే జంక్షన్, గాంధీచౌక్‌ల అభివృద్ధి పనులను సైతం హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, ఆర్డీవో రాంమూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, తహసీల్ధార్ రవీందర్‌రెడ్డితో కలసి పరిశీలించారు.

## కలెక్టరు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



కలెక్టరు వల్లూరి క్రాంతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉమ్మడి మెదక్‌జిల్లా పద్మశాలి ఉద్యోగులసంఘం అధ్యక్షులు జెట్ల భాస్కర్

**నారాయణఖేడ్, జనవరి 4 ప్రభాతవార్త:**
తెలంగాణ పద్మశాలి ఉద్యోగులసంఘం సంగారెడ్డిజిల్లా 2025 నూతనసంవత్సర క్యాలెండర్‌ను సంగారెడ్డిజిల్లా కలెక్టరుకార్యాలయంలో కలెక్టరు వల్లూరి క్రాంతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. శనివారం కలెక్టరుకార్యాలయంలో పద్మశాలి ఉద్యోగులసంఘం సంగారెడ్డి,మెదక్‌జిల్లా తరపున జిల్లా అధ్యక్షులు జెట్ల భాస్కర్, చింత బలరాం, జిల్లా ఆడిట్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్‌కలెక్టరు చంద్రశేఖర్, జిల్లా ప్రధానకార్యదర్శి అరిగే శ్రీనివాస్, కోశాధికారి న్యాలం శివకుమార్, ఉపాధ్యక్షులు కోండిరాజు, ప్రచారకార్యదర్శి పుల్లం శ్రీనివాస్, సంయుక్తకార్యదర్శి గోంటాల వెంకటేశం, కార్యదర్శులు ముత్యాల సాయిప్రసాద్, రుమాండ్ల వెంకటేశం, కార్యవర్గ సభ్యులు కోట వరప్రతాప్, కంతి రాఘవేందర్, గుజ్జెటి విజయభాస్కర్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**-పట్టణ ఎస్ఐ భవానికుమార్**




వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ భవానికుమార్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 4, ప్రభాతవార్త:**
మెదక్‌పట్టణంలో శనివారం పట్టణ సిఐ నాగరాజు ఆదేశానుసారం రాందాస్ చౌరస్తావద్ద వాహన తనిఖీలను ఎస్ఐ భవానికుమార్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే కఠినచర్యలు తప్పవని, ట్రాఫిక్‌రూల్స్ అందరూ పాటించాలన్నారు. వాహనదారులందరూ ప్రమాదాలను నివారించడానికి సహకరించాలని ఎస్ఐ భవాని కుమార్ అన్నారు. కార్యక్రమంలో పట్టణ పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్‌టిఎఫ్ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 4, ప్రభాతవార్త:**
జిల్లా సమీకృతకలెక్టరేట్‌లో శనివారం టిఆర్‌టిఎఫ్ 2025 నూతనడైరీని జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.ప్రణీద్ కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి బి.ఐలయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధిరాములు, అదనపు ప్రధానకార్యదర్శి మోహన్‌శర్మ, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లానాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషిచేయాలి

**-అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్**



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

**రామచంద్రాపురం, జనవరి 4, ప్రభాతవార్త:**
సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషిచేయాలని సంగారెడ్డిజిల్లా అదనపుకలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు 1,2లలో డబుల్ బెడ్‌రూం పట్టాలుపొందిన ఇళ్ల యజమానులు, సొసైటీసభ్యులతో ఆయాశాఖల అధికారులతో కలిసి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పట్టాలుపొందిన లబ్దిదారులు ఐకమత్యంతో కుటుంబసభ్యులుగా కలిసిమెలసి ఉండాలని సూచించారు. జిహెచ్ఎంసి, మున్సిపల్‌శాఖ నుంచి డబుల్ ఇళ్లవారికి అన్ని వసతులు త్వరలోనే కల్పించడం జరుగుతుందన్నారు. సొసైటీలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోగానే దుకాణాలను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇంటియజమానులు సమస్యలు ఎదురయితే కలిసికట్టుగా పరిష్కరించుకోవాలన్నారు. బస్సుసౌకర్యం ఏర్పాటుచేస్తామన్నారు. ఇళ్లకు నంబర్ల కేటాయింపు, విద్యుత్, నీటిసౌకర్యం, డ్రైనేజిసమస్యలు, పారిశుధ్యం సమస్యలు ప్రాథమికపాఠశాల, అంగన్‌వాడికేంద్రాలు, ఆరోగ్యకేంద్రాల ఏర్పాటుకు సంబంధిత అధికారులకు అదనపుకలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

**-పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్...**
మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మిస్తున్న ఫంక్షన్‌హాల్, బిటిరోడ్డు, స్త్రీ శక్తి మహిళాక్యాంటీన్ పనులను అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. అభివృద్ధిపనుల ప్రారంభోత్సవానికి తగు ఏర్పాట్లుచేయాలని మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డికి చంద్రశేఖర్ సూచించారు. సమావేశంలో తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, మున్సిపల్ డీఈఈ సత్యనారాయణ, ఏఈఈ మౌనిక, సిడిపిఓ జయరాంనాయక్, ఆర్ఓ వెంకటరామయ్య, మేనేజర్ అఖిల్, జిహెచ్ఎంసి ఏఈ సత్యనారాయణ, సైట్ ఇంజనీర్ ప్రణీత్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై అవగాహన

**-రోడ్డుప్రమాదాలు జరిగే ప్రాంతాలుగుర్తించి ప్రమాద హెచ్చరికలు చేయాలి**
**-జిల్లా కలెక్టర్లతో రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**-మంత్రి వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మను చౌదరి**



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మను చౌదరి

**హుస్నాబాద్ రూరల్, జనవరి 6, ప్రభాతవార్త:**
జాతయరహదారి భద్రతా మాసోత్సవాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లాల కలెక్టర్‌లతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, రవాణాశాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి నిర్వహించిన కాన్ఫరెన్స్ జిల్లాకలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి హుస్నాబాద్‌లోని ఆర్డీవో కార్యాలయంలో హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిరోజూ రోడ్డుప్రమాదాలలో దాదాపు 20మంది చనిపోతున్నారని ప్రమాదాలను పూర్తిగా తగ్గించడానికి అందరూ కలసి ముందుకు రావాలన్నారు. జరుగుతున్న ప్రమాదాలు ప్రధానంగా వాహనదారులు అతివేగం, మద్యంసేవించి నడపడం, ఫోన్ మాట్లాడుతూ, నిద్రలేకుండా నడపడంలాంటి కారణంగానే 80శాతం జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఈనెలరోజులు జరిగే మాసోత్సవాలలో కఠిన నిర్ణయాలు తీసుకోబోతున్నామన్నారు. ఈనెల 7నుండి జరగనున్న జాతీయ మాసోత్సవాల గురించి కేంద్రరవాణాశాఖ మంత్రితో చర్చిస్తామన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతి అధికారి గ్రామాలవారీగా సెమినార్లు, వర్క్‌షాపులతోపాటు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా జనాన్ని చైతన్యం చేయాలన్నారు. ముఖ్యరహదారుల్లో రహదారి నిబంధనలు పర్యవేక్షించడంతోపాటు ప్రమాదాలుజరిగే ప్రాంతాలనుగుర్తించి ప్రమాద సూచికలు ఏర్పాటుచేయాలన్నారు. బస్టాండ్‌లు,రైల్వేస్టేషన్లపై ప్లెక్సీలు,డ్రైవర్లకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు.

## రంగంపేటలో శ్రీవెంకటదుర్గా వైన్స్‌లో చోరీ



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ మహమ్మద్ గౌస్

**కొల్చారం, జనవరి 4, ప్రభాతవార్త:**
కొల్చారం మండలపరిధిలోని రంగంపేటగ్రామంలో మెదక్-సంగారెడ్డి ప్రధానరహదారి ప్రక్కనగల శ్రీవెంకటదుర్గా వైన్స్‌లో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు షట్టర్ తాళాన్ని పగలగొట్టి లక్షరూపాయల నగదును దొంగలించారు. సంఘటన స్థలాన్ని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ పరిశీలించి, కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

### వైద్యం కోసం ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి



ఎల్వోసి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్‌రూరల్, జనవరి 4,ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు. నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఉప్పల మల్లేష్ హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇందుకు గాను ఆపరేషన్ నిమిత్తం రెండు లక్షల రూపాయల ..2,00000/ ఎల్వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు, అవకాశం వున్నందున పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు నిజమైన పేదలకు ఈ సహాయం ఎంతో మేలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో లింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ అశోక్ ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మీ నర్సయ్య, చింతల విఠల్, బోయిని లింగం ,మండల పార్టీ అధ్యక్షులు భోగశేకర్ తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సిద్దిపేట అర్బన్, జనవరి 4,ప్రభాతవార్త :** సిద్దిపేట వాసవీక్లబ్ 2025కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షులుగా మురంశెట్టి కుమార్, ప్రధాన కార్యదర్శిగాచిగుళ్లపల్లిసత్యనారాయణ, కోశాధికారిగా బెజగాం రమేష్, పిఆర్ఓ, (గ్రీటింగ్స్) చైర్మన్‌గా మర్యాల వీరేశంలు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో మంచి సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సిద్దిపేట వాసవీక్లబ్‌కు జిల్లాలోనే కాకుండా ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి పేరు ఉందన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గంప కృష్ణమూర్తి, నేతి వేణుకుమార్, మాంకాల నవీన్‌కుమార్, పుల్లూరి శశాంక్, రవి, హరికిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి

**సిద్దిపేట రూరల్, జనవరి 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ప్రజలకు, యువతకు గ్రంథాలయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలలో అర్హత సాధించి ఉద్యోగాలను పొందాలన్నారు. జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ గ్రంథాలయాల అభివృద్ధికి పలు తీర్మాణాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, డిఈఓ కమ్యూనిటీ మొబైలిసింగ్ ఆఫీసర్ రంగనాథన్, కార్యదర్శి సుధీర్, సురేష్ పాల్గొన్నారు.

## అఖిలభారత యాదవ మహాసభ జిల్లా యూత్

### ప్రధాన కార్యదర్శిగా నాగరాజు యాదవ్



నియామకం పత్రం అందుకుంటున్న దృశ్యం

**చిన్నకోడూరు, జనవరి 4, ప్రభాతవార్త :** అఖిల భారత యాదవ మహాసభ జిల్లాయూత్‌ప్రధానకార్యదర్శిగా సందేబోయిన నాగరాజు నియామకమయ్యారు. శనివారం అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, గౌరవాధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర యువత అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్ చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్బంగా నూతనంగా నియామకమైన సందేబోయిన నాగరాజు మాట్లాడుతూ అఖిత భారతయాదవ మహాసభ యూత్‌ను మరింత పటిష్టం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య,

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, జనవరి 4,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 125 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 25 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో అరులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తహసీల్దార్లు రంగారావు, రాధ, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

## యువత మంచి మార్గంలో సమాజ అభివృద్ధికి కృషి చేయాలి

### రిటైర్డ్ ఎస్పీ మల్లారెడ్డి



యువతకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఓ ఎస్ డి రిటైర్డ్ ఎస్పీ మల్లారెడ్డి

**నర్సాపూర్ జనవరి 4. ప్రభాతవార్త :** సమాజ మార్పునకు యువత ఎంతో కీలకమని యువత చెడు మార్గాల్లో పడకుండా మంచి మార్గంలో నడచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని రిటైర్డ్ ఎస్పీ ఓ ఎస్ డి మల్లారెడ్డి, అన్నారు. శనివారం నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కృషి విజ్ఞాన గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతారావు నేతృత్వంలో మెరుగైన సమాజం కోసం యువకుల పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఓ ఎస్ డి రిటైర్డ్ ఎస్పీ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, సీఐ జాన్ రెడ్డి, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తాలు పాల్గొనగా కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మి కాంతారావు అధ్యక్షతనలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఎస్ డి రిటైర్డ్ ఎస్పీ మల్లారెడ్డి మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లో నడవకుండా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. అంతేగాక యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధనకు కృషిచేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని న్నారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని యువతకు సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, మాట్లాడుతూ దేశ నిర్మాణం పాఠశాల గదిలో ఉంటుందన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలన్నారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు భారత దేశంలో సుమారు 60 శాతం మించి యువత ఉందని అన్నారు. విద్యార్థులు పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకొని అందరికీ ఆదర్శంగా నిలిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు కృషి విజ్ఞాన గ్రామీణ సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతం, సీఐ జాన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## రైతు భరోసాకు కొర్రీలు పెట్టకుండా పతి రైతుకు అందించాలి



విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకుల

**సిద్దిపేట రూరల్, జనవరి 4,ప్రభాతవార్త :** మల్లన్నసాగర్ పనికిరానీ ప్రాజెక్టు అని అవసరం లేకున్నా మల్లన్నసాగర్ నిర్మించారని మాజీ సీఎం కెసిఆర్‌ను విమర్శించి ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి నేడు హైదారాబాద్‌కు 20 టిఎంసిలు నీళ్ల తీసుకపోవడానికి ప్రతిపాదనలు ఎలా చేశావని చిన్నకోడూరు మండల ఎంపిటిసిల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ ఎఎంసి చైర్మన్ కొండం రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు కీసర పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్‌లు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఎకరాకు రూ.15 వేలు అందిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కొర్రిలు పెడుతూ మొండి చేయి చూపుతున్నారని మండిపడ్డారు. రైతుల, ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ హయాంలో సిఎం కెసిఆర్, హరీష్‌రావులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి సాగు, తాగు నీరు అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. ఎలాంటి కొర్రిలు పెట్టకుండా రైతులందరికీ రైతు భరోసా అందించి ఆదుకోవాలని లేదంటే ప్రభుత్వ మెడలొంచి రైతు భరోసాను ప్రతి రైతుకు అందించేలా పోరాటం చేస్తామన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌ల ను రికవరీ చేస్తాం

### తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి




.నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో పోన్‌లు పోగొట్టుకున్న25 మంది బాధితులకు సిఈఐఆర్ ద్వార రికవరీ చేసిన వారి 25 పోన్‌లను అందజేస్తున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి., సిఐ జాన్‌రెడ్డి తదితరులు

**నర్సాపూర్ జనవరి 4. ప్రభాతవార్త :** ప్రజలు మొబైల్ ఫోన్లో ఎక్కడైనా అనుకోకుండా పోతే లేక ఎవరైనా దొంగలిస్తే సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకొని పోయిన ఫోన్ లను తిరిగి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ లను రికవరీ చేస్తామని తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి అన్నారు శనివారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్పి ఆదేశాల మేరకు సిఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను రికవర్ చేయడం తోపాటు పోలీస్ శాఖలో ప్రత్యేకంగా సిఆర్ పోర్టల్ కు ఓ కానిస్టేబుల్ లో నియమిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక ఇతర రాష్ట్రాల్లో కూడా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలు బాధితులు మొబైల్ ఫోన్లు కోల్పోయిన బాధితులు 25 మంది ని గుర్తించి తిరిగి వారికి నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో వారి మొబైల్ ఫోన్లను వారికి అందజేయడం జరిగిందన్నారు. ఈ సిఈఐఆర్ పోర్టల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జాన్ రెడ్డి ,కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు

## ఆడపిల్లల చదువు అవనికి వెలుగు

### ఇన్‌చార్జ్ హెచ్‌ఎం డా ఆర్.సూర్యప్రకాశ్ రావు



కాగజ్ మద్దూర్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు ఎన్.కవితను శాలూవాతో సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు తదితరులు

**నర్సాపూర్ జనవరి 4. ప్రభాతవార్త :** ఆడపిల్లల చదువు అవనికి వెలుగుబాట పరుస్తుందని కాగజ్ మద్దూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు డా ఆర్. సూర్యప్రకాశ్ రావు అన్నారు. సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలో శుక్రవారం తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవానికి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు ఎన్. కవితను ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు శాలూవాతో ఘనంగా సన్మానించారు ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఇన్‌చార్జ్ హెచ్‌ఎం డాఆర్. సూర్యప్రకాశ్ రావు అధ్యక్షత వహించి, మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యపరిచే లక్ష్యంతో జ్యోతిబా పూలేతో కలిసి ఆయన సతీమణి సావిత్రీబాయి పూలే 1848లోనే పాఠశాలను స్థాపించారని పేర్కొన్నారు. బాలికలు ఆమె జీవితం నుండి ప్రేరణ పొందాలని ఆయన సూచించారు. హిందీ ఉపాధ్యాయురాలు, సన్మానితులు ఎన్. కవిత మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే సాంఘిక దురాచారాల నిర్మూలనకు విద్యను ఒక ఆయుధంగా మలిచారని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు యూసుఫ్ షరీఫ్ మాట్లాడుతూ కృషితో బాలికలు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయుడు బస్వరాజు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే అణగారిన ప్రజల జీవితాలను మార్చేందుకు నిరంతరం శ్రమించారని చెప్పారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయులు డా. సూర్యప్రకాశ్ రావు తో పాటు హిందీ ఉపాధ్యాయులు, సన్మానితులు కవిత, ఉపాధ్యాయులు యూసుఫ్ షరీఫ్, అప్పలనాయుడు, సత్యనారాయణాచారి, బస్వరాజు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పై నిర్లక్ష్య వైఖిరి వీడాలి

### రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్

### ఆర్డీవో కు వినతి పత్రం ఇచ్చిన రైతు రక్షణ సమితీ నాయకులు



ఏ.నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మహిపాల్‌రెడ్డి కి ఒక వినతి పత్రం సమర్పిస్తున్న రైతు రక్షణ సమితీ నాయకులు తదితరులు

**నర్సాపూర్ జనవరి 4. ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పై నిర్లక్ష్య వైఖిరిని వీడాలని రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్, జిల్లా గౌరవాధ్యక్షులు అక్కమొల మైసయ్య యాదవ్ లు అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మహిపాల్‌రెడ్డి కి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులుశ్రీ పాకాల శ్రీహరి రావు పిలుపుమేరకు ఆర్డీవోలకు వినత పనరతాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈమేరకు దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దులలో వివిధ రాష్ట్రాల రైతుల ధర్నాలు నిత్య కృత్యమైనట్లు తెలిపారు. ఈ ధర్నాలోప్రముఖ రైతు నాయకుడు శ్రీ జగజిత్ సింగ్ దల్లేవల్లే 70 సంవత్సరాల వయసులో భయంకరమైన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ రైతు వ్యతిరేక విధానాల పైన నిరసన తెలియజేస్తున్నాడని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని రైతులు పండించిన పంటకు న్యాయమైన ఎంఎస్‌పి కి చట్టబద్ధత కల్పించాలన్నారు. ఆయన చేపట్టిన నిరాహార దీక్షకు నేటికీ 41వ రోజునకు చేరుకుందని, ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడాన్ని తెలంగాణ రాష్ట్ర రైతులు తీవ్రంగా పరిగణిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయినప్పటికీ రాష్ట్ర రైతుల తరఫున కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రైతులు ఆర్థికంగా బాగుపడే అంశాలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరకపోవడాన్ని తెలంగాణా రాష్ట్ర రైతులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు స్పందించి రైతులు సమాజంలో గౌరవంగా బ్రతకాలంటే రైతు పండించిన పంటలకు చట్టబద్ధతతోకూడిన న్యాయమైన ధర నిర్ణయించాలని అన్నారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా ముఖ్య సలహాదారులు మిరియాల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బోయిని రమేష్ యాదవ్, రైతు నాయకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



నర్సాపూర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నర్సాపూర్ జనవరి 4. ప్రభాతవార్త :** నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే, జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం తో పాటు, ఉపాధ్యాయునిలు భవాని , మంజుల, అఫ్రిన్ ఫాతిమా, సునీత, ఉపాధ్యాయులు మల్లయ్య , శ్రీనివాస్ రావు, శేఖర్, శివశంకర్ , శ్రీనివాస్ , ఉపేందర్ , హైదర్ హుస్సేన్, షరీఫ్ , రాధాగోపాల్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

## చదువుపై ఏకాగ్రత అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హార్ట్‌ఫుల్‌నెస్ ప్రోగ్రాం స్పీకర్ వడ్డేపల్లి నరేష్

**గజ్వేల్, జనవరి 4 (ప్రభాతవార్త):** వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఉండడం కోసం ఇంటర్మీడియెట్ విద్యాశాఖ సూచనల మేరకు గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారంహార్ట్‌ఫుల్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హార్ట్‌ఫుల్‌నెస్ ప్రోగ్రాం స్పీకర్ వడ్డేపల్లి నగేష్ మాట్లాడుతూ పరీక్షల వేళ విద్యార్థులు మానసిక స్థైర్యంతో ఉండాలంటే మెడిటేషన్ (ధ్యానం) తప్పనిసరి అన్నారు. ధ్యానం వల్ల చదువు పట్ల ఏకాగ్రత కుదురుతుందని, మానసిక సమస్యలు దూరమవుతాయని పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ జ్యోతిర్మయిమాట్లాడుతూ విద్యార్థులు ధ్యానం చేయడం అలవర్చుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ శ్రీదేవి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గజ్వేల్, జనవరి 4 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించనున్న మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు, జై భీమ్ యూత్ నాయకులు కోరారు. శనివారం ప్రజ్ఞాపూర్‌లోని అంబేద్కర్ భవనం వద్ద ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు గజ్వేల్‌లో జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి మాదిగలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

## జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన మండల విద్యార్థి



**చిన్నశంకరంపేట, జనవరి 4,ప్రభాతవార్త:** జిల్లా స్థాయిలో సాంఘీక శాస్త్రంలో శనివారం నిర్వహించిన ప్రతిభ పోటీలలో చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని కావేరి ద్వితియ స్థానంలో నిలిచింది. ఈ నెల 20వ తేదిన భాగ్యనగరంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సాంఘీక శాస్త్రం ప్రతిభ పోటీల పరీక్షలలో పాల్గొననున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వాణి కుమారి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి కావేరి, ఉపాధ్యాయుడు లింగయ్యను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అభినందించారు.

## సెంట్రల్ బ్యాంకు ద్వారా సకాలంలో రుణాల మంజూరు



బ్యాంకును ప్రారంభిస్తున్న సెంట్రల్ బ్యాంక్ హెడ్ ధారా సింగ్ నాయక్...

**రామాయంపేట, జనవరి 4,ప్రభాతవార్త:** దేశంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా రైతులకు, వ్యాపారస్తులకు, చిరు మధ్యతరగతి వారికి ఆలస్యంలేకుండా సకాలంలో రుణాలను మంజూరు చేస్తున్నామని ఆ బ్యాంకు హైదరాబాద్ జోన్ ఆధిపతి ధారా సింగ్ నాయక్ వెల్లడించారు.. బ్యాంకుద్వారాఅందించే రుణాలతో వ్యాపారాలు అభివృద్ధి చేసుకొని బ్యాంకు ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని సెంట్రల్ బ్యాంక్ హెడ్ ధారాసింగ్ నాయక్ అన్నారు. రామాయంపేట మండల కేంద్రంలో శనివారం నూతన బ్యాంకు భవనాన్ని ఆయన ప్రారంభించారు. రామాయంపేటలో 1971లో సెంట్రల్ బ్యాంక్ ప్రారంభించామని, నేటికి 43 సంవత్సరాలు పూర్తయిందని, 90 కోట్ల టర్నోవర్‌తోబ్యాంకుముందుకు సాగుతుందని తెలిపారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తెచ్చామని, ఈఅవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజురోజుకు సైబర్‌నేరాలు ఎరుగుతన్ననేపథ్యంలో ఖాతా దారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఖాతా దారులనుసాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోరీజినల్ హెడ్ కృష్ణమోహన్, బ్యాంకు మేనేజర్ డి.బీముడు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి, టి యు డబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి.శ్రీనివాస శర్మ ,ఖాతాదారులు ఎన్ని శెట్టి సంతోష్, పబ్బ చన్నద్ర, బ్యాంకు సిబ్బంది జన్ను ప్రసాద్, భరద్వాన్ పాన్ లాల్ తో పాటువివిధప్రాంతాలనుండిసెంట్రల్ బ్యాంకుమేనేజరలు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### టిజిఐఐసి ఛైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి




స్వెటర్లను పంపిణీ చేస్తున్న టిజిఐఐసి ఛైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 4, ప్రభాతవార్త:** మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని టిజిఐఐసి ఛైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) అన్నారు. శుక్రవారం రాత్రి తెల్లాపూర్‌లో అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు కొల్లూరి సత్తయ్య, కౌన్సిలర్ కొల్లూరి భరత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొని సావిత్రిబాయికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 200 మంది పారిశుధ్య కార్మికులకు శెట్వర్‌లను ఛైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కొల్లూరు సత్తయ్య ఎడ్యుకేషన్ సొసైటీని ఏర్పాటు చేసి కులమతాలకు అతీతంగా పేద విద్యార్థులకు విద్యను అందించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, అరుణ్‌గౌడ్ నవీన్ గౌడ్, తూర్పు శ్రీనివాస్, తెల్లాపూర్ సొసైటీ ఛైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకున్న ఆదర్శరెడ్డి



భేల్ టౌన్‌షిప్ అయ్యప్పస్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకుంటున్న ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 4, ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి మాలాధారణ చేసిన వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి శనివారం భేల్ టౌన్‌షిప్‌లో కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న అయ్యస్వామి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇరుముడి కట్టుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శబరిమలకు బయలెక్కారు. కార్యక్రమంలో శాసన మండలి మాజీ ప్రొటెం ఛైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి, భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ వెన్నవరం సింధూ, వెన్నవరం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన చంద్రశేఖర్‌రెడ్డి



సిఎంఆర్‌ఎస్ చెక్కులు అందచేస్తున్న డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 4, ప్రభాతవార్త:** నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ షఫీ, ఊరటి ముత్యం, శ్రీనివాస్ జాదవ్‌లు అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కార్పోరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స అందుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధిలో ఎల్‌ఓసిలను మంజూరు చేయించగా శనివారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పండరిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాషు పటేల్, బి రాజు, రవి పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గం



ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం బాధ్యులను సన్మానిస్తున్న అబ్రహం మాదిగ

**జహీరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి కోళ్ల శివ మాదిగ సమక్షంలో జిల్లా ఎమ్మెస్‌పి ఇంచార్జి అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండలఅధ్యక్షులుగా ఏర్పులటింకుమాదిగ, ఉపాధ్యక్షులుగా సొన్నాయిల ప్రశాంత్ కుమార్, నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా సుకుమార్ పూలేగారి, కార్యదర్శులుగా సూర్యకార్, రాజేందర్, ప్రచార కార్యదర్శులుగా లాజర్, సురేష్, రాకేష్, కమిటి సభ్యులుగా గుండు, మహేష్, కృపరాజ్, సుధాకర్, ప్రభాకర్, నాగేష్, చిన్న, ఆనంద్, సురేష్, బాబు, విల్సన్, స్టీఫెన్, ప్రశాంత్‌లుఎన్నికయ్యారు. నూతనంగాఎన్నికైన కమిటి బాధ్యులను అబ్రహం మాదిగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ, జైరాజ్ మాదిగ, మహాజన్, సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## రికవరీ ఫోన్లు బాధితులకు అప్పగింత




రికవరీ చేసిన సెల్ ఫోన్‌లను బాధితులకు అందచేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్

**పాపన్నపేట, జనవరి 4, ప్రభాతవార్త:** సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు పోలీసు ఠాణాలో వెంటనే ఫిర్యాదు చేస్తే అవి తమకు తిరిగి దొరుకుతాయని ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఇటీవల ఆయా గ్రామాలకు చెందిన నలుగురు తమ ఫోన్లు పోగొట్టుకోగా సీఈఐఆర్ వెబ్ సైట్‌లో ధరఖాస్తు చేసుకోగా ఆ ఫోన్‌లను రికవరీ చేసి శనివారం బాధితులకు అందచేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ములుగు, జనవరి 4 (ప్రభాతవార్త):** ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారం 33/11 కెవి పారిశ్రామిక సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ జి.శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# వాహన దారులకు భద్రతే ముఖ్యం కావాలి

### అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి




రోడ్డు ప్రమాదలపై అవగాహన కల్పిస్తున్న సిఐ రేణుక రెడ్డి

**టేక్మాల్, జనవరి 4, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడపాలని, భద్రతే ముఖ్యం కావాలని అల్లాదుర్గం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రేణుకరెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం టేక్మాల్‌లోరోడ్డు ప్రమాదాల నివారణపై, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రోడ్డుపైకి రావద్దని, ప్రైవేటు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం ప్రమాదకరమని వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ ఎవరు మాట్లాడకూడదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడడం అత్యవసరమైతే వాహనాన్ని రోడ్డు పక్కకు నిలుపుకొని ఫోన్ మాట్లాడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ ముందు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. కాగితాలు లేని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్‌లో ఎస్సై రాజేష్, పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు, వాహనపుదారులు తదితరులున్నారు.

# కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### -డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి



వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**గజ్వేల్ టౌన్, జనవరి4 (ప్రభాతవార్త):** కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కేబినెట్ సమావేశంలో ఇచ్చిన హామీలు అమలు చేసేవిధంగా నిర్ణయాలు తీసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి భూ ఆధీకృత సాగుదారుల చట్టం ప్రకారం రుణం, ఇతర ప్రయోజనాలు చేకూరేవిధంగా అర్హత కార్డులను జారీ చేయాలని అన్నారు. సాగుదారులకు రైతు భరోసా ఇస్తామని చెబుతూనే అసలైన సాగుదారులను గుర్తించకపోవడం కౌలు రైతులను దగా చేయడమే అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి కౌలు రైతులకు రాసిన బహిరంగ లేఖలో దాదాపు 40 శాతం కౌలు రైతులే భూమిని సాగు చేస్తున్నారని, వీరి కోసం 2011 కౌలు రైతులకు కార్డులు ఇచ్చేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం వారికి న్యాయం చేస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. రైతు ఆత్మహత్య కుటుంబాలలో 75 శాతం మంది కౌలు రైతులే కాబట్టి వారికి న్యాయం చేకూర్చేవిధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. వ్యవసాయ కూలీ భరోసా కోసం ఆర్థిక సంవత్సరానికి 1200 ఇచ్చే పథకానికి ఉపాధిహామీ కూలీలు 100 రోజులు పనిపూర్తిచేసిన వారికే ఇస్తామనే విషయం మీడియా ప్రకటన ద్వారా తెలుస్తున్నందున ఇలా చేస్తే చాలా మంది కూలీ కుటుంబాలు నష్టపోయే అవకాశమున్నదని, జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి, ఎకరం లోపు పేదలకు ఇవ్వాలని, అదేవిధంగా రైతు భరోసా 10 ఎకరాలలోపు వారికి వర్తింపజేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కేబినెట్‌లో నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### -మండల విద్యాధికారి మాధవరెడ్డి

**జగదేవ్‌పూర్, జనవరి 4 (ప్రభాతవార్త):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను పాఠశాలలో అందించాలని జగదేవ్‌పూర్ మండల విద్యాధికారి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని అక్షర పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన నేషనల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ విద్య విధానాన్ని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలలో సాంకేతిక విద్యా విధాన తరగతి గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ విధానంలో విద్యను బోధించాలనే సంకల్పంతో అక్షర పాఠశాల వారు లీడ్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు విద్యను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సైదులు, అక్షర పాఠశాల కరస్పాండెంట్ గుర్జకుంట రామస్వామి, ప్రిన్సిపాల్ సంతోషిజ్యోతిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్, సిబ్బంది రేణుక, ప్రొపెల్ జిల్లా ఇంచార్జ్ ఉదయ్ ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కారు అదుపు తప్పి వరి పొలంలో బోల్తా



వరి పొలంలో బోల్తా పడిన కారు దృశ్యం

**శివ్వంపేట, జనవరి 04 ప్రభాతవార్త :** కారు అదుపుతప్పి వరి పొలంలో పడిన ఘటన శివ్వంపేట మండలంలోని ఉసిరిక పల్లి వెల్దుర్తి వెళ్లే దారిలో ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెల్దుర్తి గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీకాంత్ అతని భార్య ఇద్దరు కలిసి వెల్దుర్తి నుండి ఉసిరిక పల్లి వైపు వస్తుండగా కారు అదుపుతప్పి వరి పొలంలో బోల్తా పడింది. కారులో ఉన్న ఇద్దరికీ స్వల్ప గాయాలు కావడంతో ఇద్దరిని హాస్పటల్ కు తరలించారు.



పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ ధనుంజయ

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**అల్లాదుర్గం, జనవరి 4, ప్రభాతవార్త:** మండల పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సరం (2025) క్యాలెండర్‌ను మండల విద్యాధికారి ధనుంజయ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అల్లాదుర్గం, ముస్లాపూర్, గడిపెద్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, రమేష్, నర్సింలు, పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి రంజా నాయక్, రాష్ట్ర, మండల బాధ్యులు పి కృష్ణయ్య, సత్యనారాయణ, నాగరాజు, హాలీం, రాజు, స్వప్న, నిర్మల, విద్యాసాగర్, రాజేశ్వర్‌రావు, కృష్ణ, వేణుమాధవ్, చంద్రశేఖర్ నామ్య, రామకృష్ణ, ఖదీర్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యాదగిరి

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకుడు

**జగదేవ్‌పూర్, జనవరి 4 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో జగదేవ్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసరి యాదగిరి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ

## విద్యార్థుల ప్రవేశానికి ధరఖాస్తుల ఆహ్వానం

**వట్‌పల్లి, జనవరి 4, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండల పరిధిలోని పోతులబోగుడ మోడల్ స్కూల్లో 2025 - 2026 విద్యా సంవత్సరానికి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు అడ్మిషన్ కొరకు దరాఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ యం. దీన పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో 100 సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రవేశాలకు దరఖాస్తు ఈ నెల 06-01-2025 నుండి 28-02-2025 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఫీజు వివరాలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, పిఎచ్.సి అభ్యర్థులకు 125 రూ.లు, ఒసి అభ్యర్థులకు 200 రూ.లు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖస్తు చేసుకోవాలని తెలిపారు. తెది. 13- 04- 2025 నాడు ప్రవేశ పరిక్ష ఉంటుందని అన్నారు.

## మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేత

**చేర్యాల, జనవరి 4, ప్రభాతవార్త:** చేర్యాల మున్సిపల్ రెండో వార్డుకు చెందిన భూమిగారి నర్సయ్య ఇటీవల మృతి చెందడంతో ఆ వార్డు కౌన్సిలర్ చెవిటి లింగం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50కిలోలబియ్యంశనివారంఅందించారు. ఆయనతోమల్లేశం, నవీన్, భూమిగారి మధుకర్, కర్ణాకర్, చిన్న, ప్రేమ్ కుమార్, కుమార్ బిక్షపతి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**ధూళిమిట్ట(మద్దూరు), జనవరి 4, ప్రభాతవార్త :** మద్దూరు మండలం లద్దునూరు గ్రామ మాజీ సర్పంచ్ దండు సోమమ్మ సోమయ్య దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఈనెల 6న ఇసుక వేలం పాట

**ధూళిమిట్ట, జనవరి 4, ప్రభాతవార్త :** మండలంలోని జాలపల్లి గ్రామంలో పట్టుబడిన ఇసుకను ఈనెల 6న వేలం వేయనున్నట్లు తహశీల్దారు సింహాచలం మధుసూధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నెం.206లో 16 ట్రాక్టర్ల ఇసుకను అనుమతి లేకుండా నిల్వ ఉంచగా సీజ్ చేసినట్లు సీజ్ చేసిన ఇసుకను సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామ పరిధిలో వేలం వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలన్నారు.

## ధూళిమిట్టలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి




చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ధూళిమిట్ట, జనవరి 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కళ్యాణలక్ష్మి చెక్కు చెక్కులను పంపిణి చేశారు. మద్దూరు 15, ధూళిమిట్ట మండలంలో 35 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామ్మోహన్, తహశీల్దారు సింహాచలం మధుసూదన్, ఆర్ఐ రవీందర్, రెండు మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. చేర్యాలలో...చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నాలుగు మండలాల లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు. ఈకార్యక్రమంలో తాజా మాజా ఎంపిపి కరుణాకర్, కౌన్సిలర్ చంటి, శివగారి అంజయ్య, జింకల పర్వతాలు, తాండ్ర సాగర్ ు పాల్గొన్నారు.

## శిథిలాలను తొలగిసే బస్సులు రాకపోకలు

**ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త:** రైల్వేవంతెన నిర్మాణంలో భాగంగా కూల్చివేసిన కట్టడాల శిథిలాలను తొలగించడం ద్వారా రెండు ఆర్టీసీ బస్సుల రాకపోకలకు వీలుకల్గుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. శనివారం ఆమె రోడ్డు, భవనాలశాఖ ఏఈ రంజిత్‌తో కలిసి కూల్చివేసిన దుకాణాల శిథిలాలను పరిశీలించారు. రోడ్డు వెడల్పుకు అధికారులు మార్కింగ్ చేసిన మేరకు కూల్చివేశారని, పునర్నిర్మాణం చేసుకునే వారు డివైడర్ మధ్య నుంచి 50 అడుగుల వరకు కొలత చూసుకొని వదలి పనులు చేసుకోవాలని ఆమె సూచించారు. రహదారికి ఇరువైపులా శిథిలాలను త్వరగా తొలగిస్తే అధికారులు బస్సులు వచ్చే చూస్తామని చెప్పారని ఆదిశగా పనులు వేగవంతం చేయాలని ఆమె పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు నేడే చివరి రోజు

**సిర్గాపూర్, జనవరి4, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే 80 శాతం వరకు పూర్తయిందని, మిగిలిన 20 శాతం సర్వేకు ఈ నెల 5వ తారీఖు ఆఖరి రోజని ఎంపిడిఓ మల్సూర్ నాయక్ తెలిపారు. ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకుని సర్వే పూర్తి కాని వారు ఆదివారం తమ ఇళ్ల వద్ద సర్వేకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉండి సర్వే చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ మల్సూర్ నాయక్ మండల ప్రజలకు సూచించారు.

## రెవిన్యూ అసోసియేషన్ డివిజన్ కార్యవర్గం




జహీరాబాద్ డివిజన్ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం దృశ్య

**జహీరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ డివిజన్ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ఎ)నూతన కార్యవర్గాన్ని నియమించారు. టిజిఆర్ఎస్ఎ వ్యవస్థాపక అధ్యక్షులు లచ్చిరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమంత్, జిల్లా అధ్యక్షులు మర్రి ప్రదీప్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్ సతీష్, తలారి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సాయికిరణ్ సమక్షంలో కార్యవర్గాన్ని నియమించారు. కార్యవర్గం డివిజన్ అధ్యక్షులుగా కే జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి శివకుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా రుక్మోద్దీన్, వి రామచందర్, ఉపాధ్యక్షులుగా శ్యారావు, బీరప్ప, సంయుక్త కార్యదర్శిగా విజయలక్ష్మి, సుచిత్, సురేష్, వలియోద్దిన్, కోశాధికారిగా సత్యనారాయణ, సహాయక కోశాధికారిగా సురేఖ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అశోక్, పి విఠల్, అడ్వైజరీ బోర్డ్ సాయన్న, నాగరాణి, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శిగా బి నరసింహ, లావణ్య, ఇసి సభ్యులుగా బ్యుల రాణి, బెన్ని, బోయిని అభిషేక్, కేతావత్ దుర్గ్యా, రవికుమార్, మల్లేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టిజిటిఏ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హసీనా, జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి శుభాకాంక్షలు

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలబొకేను అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను, పరిష్కారానికి చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా అందుకు రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుసుకున్న సమయంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఉన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

### క్యాలెండర్ ఆవిష్కరణలో తపస్ నాయకుల డిమాండ్




తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

**పాపన్నపేట, జనవరి 4, ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సీ ప్రకటించాలని తపస్ మండల అధ్యక్షులు మంగ నర్సింలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి సమక్షంలో తపస్ నూతనసంవత్సరం (2025)క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్‌మండల అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన 4డీఏలను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పాపన్నపేట, కుర్తివాడ, కొత్తపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాసరావు, దత్తురెడ్డి, తపస్‌నాయకులుతులసిరామ్ రాజశేఖర్, దుర్గ ప్రసాద్, ఈగ శ్రీనివాస్, కనకారెడ్డి, అనిల్, యాదయ్య, మోహన్‌రావు, ఇందిరా, పద్మ, మునవత్ రజిత, లక్ష్మి, అంజాగౌడ్, రమేష్ పాల్గొన్నారు.

## ఫోన్‌ను అప్పగించిన ఎస్ఐ వెంకట్‌రెడ్డి



బాధితుడికి ఫోనును అప్పగిస్తున్న ఎస్ఐ వెంకట్‌రెడ్డి

**సిర్గాపూర్, జనవరి 4, ప్రభాతవార్త:** ప్రయాణంలో పోగొట్టుకున్న ఫోన్‌ను ఎస్ఐ వెంకట్‌రెడ్డి బాధితుడికి అప్పగించారు. మండల పరిధిలోని కిషన్ నాయక్ తండాకు చెందిన యువకుడు రాథోడ్ జైపాల్ ఇటీవల వాసర్ వెళుతుండగాతనఫోన్‌నుపోగొట్టుకున్నాడు. ఫోన్ పడిపోయినట్లు గమనించిన రాథోడ్ జైపాల్ వెంటనే సియార్ పోర్టల్‌లో ధరఖాస్తు చేసుకున్నాడు. సియర్ పోర్టల్‌లో దరఖాస్తు నమోదు కావడంతో ఫోన్‌ను ఆన్‌చేయగాఫోన్‌ట్రేస్‌చేసి శనివారం రాథోడ్ జైపాల్‌కు ఎస్ఐ అప్పగించారు. ఈసందర్భంగా ఎస్ఐ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మొబైల్ దుకాణాల నిర్వాహకులు ఫోన్ కొనుగోలు దారులకు బిల్‌తో పాటు ఫోన్ బాక్స్‌ను విధిగా అందచేయాలన్నారు వబిల్, ఫోన్‌బాక్స్ లేకుండాఫోన్‌ను విక్రయిసున్నారంటే అది దొంగ ఫోన్ అని కొనుగోలు దారులు గుర్తించుకోవాలన్నారు. తక్కువ ధరకు వస్తోందికదా అని బిల్ లేకుండా, ఫోన్‌డబ్బాలేకుండా కొనుగోలుచేస్తే చిక్కుల్లో పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఫోన్‌ను పోగొట్టుకుంటే వెంటనే కొత్త సిమ్ తీసుకుని మీ సేవలోఆప్లైచేసినరశీదు నంబర్‌తో సిఈఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని మండల ప్రజలకు ఎస్ఐ వెంకట్‌రెడ్డి సూచించారు.

## ఎస్టిటియూ క్యాలెండర్ ఆవిష్కరణ




రాయపోల్‌లో ఎస్టీటీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రాయపోల్ జనవరి4ప్రభాతవార్త :** రాయపోల్ మండల కేంద్రంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం (ఎస్టీటీయూ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎంఈఓ సత్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసినకార్యక్రమంలోరాయపోల్‌మండలఅధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి జి.బాస్కర్, ఎస్.నరసింహులుమాట్లాడుతూ..సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల హక్కులపరిరక్షణకై ఎస్టీటీయూ ఏర్పాటు అయ్యిందని, ప్రతి ఉపాధ్యాయుడు ఎస్టీటీయూలోసభ్యత్వం తీసుకోవాలనికోరారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులందరికి ఎమ్మెల్సీ ఓటు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులునరేష్, కరుణాకర్, తిరుపతి, అర్జున్, శ్రీకాంత్, మల్లికార్జున్, సాజిద్ పాల్గొన్నారు.

## ఉత్తర వైకుంఠద్వార దర్శనానికి రండి




ఉత్తర వైకుంఠద్వార దర్శనానికి రావాలని ఆహ్వానిస్తున్న దృశ్యం

**సిద్ధిపేట అర్బన్, జనవరి 4, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లాకేంద్రంలోని శ్రీపద్మావతీసమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 10న నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్తర వైకుంఠద్వార దర్శనానికి రావాలని కోరుతూ ఆలయ కార్యనిర్వాహక అధికారి విశ్వనాథ్ శర్మ శనివారం పార్టీ కార్యాలయంలో సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. శాలువాతో సత్కరించి ఉత్తర వైకుంఠద్వార దర్శన ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న ఎస్‌పి దంపతులు




కేతకి ఆలయంలో ఎస్‌పి రూపేష్ చెన్నూరి దంపతులకు సన్మానం

**ఝరాసంగం, జనవరి 4, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఝరాసంగంలోని పార్వతీసమేత కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎస్‌పి దంపతులను ఆలయ అర్చకులు ఆలయమర్యాదలతో స్వాగతంపలుకగా ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎస్‌పి దంపతులు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎస్‌పి దంపతులకు ఆశీర్వచనాలుచేసి శాలువాతోసత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, ఎస్‌ఐ నరేష్, ఆలయ ఈఓ శివరుద్రప్ప, అర్చకులు శివప్రసాద్‌స్వామి, దిలీప్ కుమార్‌జోషి, నాగయ్యస్వామి, రికార్డ్ అసిస్టెంట్ రమేష్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే



ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**కొల్చారం, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగులసంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రమైన కొల్చారంలో క్రమబద్ధీకరణకై జరుగుతున్న సమగ్రశిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిపాల్గొని వారికిమద్దతు పలికారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యను ప్రభుత్వందృష్టికి తీసుకెళ్తానని అన్నారు. కార్యక్రమంలో సంతోష్, సీనియర్ నాయకులు పడిగె నర్సింలు, నరేందర్‌రెడ్డి, అరిగె రమేష్, వార్డెన్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్డీవో



నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో చంద్రకళ

**గజ్వేల్ టౌన్, జనవరి 4, ప్రభాతవార్త:** గజ్వేల్‌డివిజన్ రేషన్‌డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతనసంవత్సర క్యాలెండర్‌ను గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూశాఖ సివిల్ సప్లై అధికారి సారిక, రేషన్‌డీలర్స్ రాష్ట్రసెక్రటరీ షబానతబస్సు అజీజ్, డివిజన్ ప్రధానకార్యదర్శి చెక్కల రమేష్, డివిజన్ ఉపాధ్యక్షుడు వజీర్‌ఖాన్, ఆయా మండలాల అధ్యక్షులు చంద్రం, బాల్‌నర్సయ్య, నర్సింలు, ఆరెపల్లి నర్సింలు, రేషన్ డీలర్లు చెప్యాల రాజు, కొత్తపల్లి లక్ష్మణ్‌గౌడ్, చాడ తిరుమలమ్మ, నాగమణి బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలను నియంత్రించేందుకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

### మేడ్చల్ కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 4, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. శనివారం నగరం నుంచి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లతో, రవాణాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

రోడ్డు ప్రమాదాలను నియంత్రించటానికి పటిష్టమైన చర్యలు తీసుకోవటానికి, ప్రజలకు అవగాహణ కల్పించటానికి రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగ నిర్వహించాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి సూచించారు. రోడ్డు భద్రతావిషయంపై ప్రమాదాల నివారణకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు, రోడ్లలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించాలని సూచించారు.

గురుకుల పాఠశాలలను అధికారులు సందర్శించి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పలు అంశాలపై మంత్రి సమీక్షించారు. దీనిలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వారిలో కలెక్టర్ గౌతమ్‌తో పాటు అదనపు కలెక్టర్ రాధికగుప్త, జిల్లా రవాణాశాఖ అధికారి, ఆర్‌అండ్‌బి అధికారి, పంచాయతీరాజ్, డిపిఓ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మిలిటెంట్ ఉద్యమాలకైనా సిద్ధం కావాలి

### సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి భాస్కర్




సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్

**సిద్ధిపేట రూరల్, జనవరి 4, ప్రభాతవార్త:** ప్రపంచంలో పాలకవర్గాలు కార్మికుల హక్కులు, సౌకర్యాలు, చట్టాలపై దాడులు చేస్తున్నాయని దేశంలో మోడీసర్కార్ విద్యుత్‌రంగాన్ని ప్రైవేటు పరం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందని సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో కామ్రేడ్ శ్రీహరి, హబీబుల్లా ప్రాంగణంలో యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఈఈయు, సిఐటియు) రాష్ట్ర 4వ మహాసభలలో ఆయనపాల్గొని మాట్లాడారు. కార్మికులను కట్టుబానిసలుగా మార్చడానికి కొంత మంది సంపన్నులు అదాని, అంబానీలాంటి వారికి దేశసంపదను కట్టబెట్టడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన ఆర్థికవిధానాలను తీసుకువస్తే వాటిని నరేంద్రమోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. దేశంలో మూడో సారి అధికారంలోకివచ్చిన బిజెపిసర్కారు దేశసంపదను అదాని, అంబానీలకు దోచిపెడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. లేబర్‌కోడ్‌లు అమలు కాకుండా మిలిటెంట్ ఉద్యమాలకైనా సిద్ధం కావాలన్నారు. విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి సిఐటియూ రాజీలేని పోరాటాలుచేస్తూ అండగా ఉంటుందన్నారు. ఈఈఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సందీప్‌దత్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్, సిఐటియు రాష్ట్ర, జిల్లాప్రతినిధులు గోవర్ధన్, ఎల్లయ్య, గోపాల స్వామి, కుమారాచారి, కాట మధు, చంద్రారెడ్డి, గుంటుపల్లి సుధాకర్, అశోక్, రాళ్లబండి శశిధర్, చొప్పరి రవికుమార్, నాగేందర్‌రెడ్డి, కనకరాజు, శ్రావణ్, రవికుమార్‌గౌడ్, గిరిగౌడ్, కరుణాకర్, రాములు, భూపతిరాజు, భాస్కర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు యూనియన్ జెండాను ఆవిష్కరించారు.

## జాతీయస్థాయి కబడ్డీపోటీలకు అక్షయ్ ఎంపిక



రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీపోటీలో ప్రతిభచాటిన అక్షయ్‌కు ట్రోఫీని అందచేస్తున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, జనవరి 4, ప్రభాతవార్త:** ఇటీవల జనగామ జిల్లాలో నిర్వహించిన 50వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర కబడ్డీపోటీల్లో సంగారెడ్డిజిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటిన అక్షయ్ జాతీయస్థాయి కబడ్డీపోటీలకు ఎంపికయినట్లు జిల్లావాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్తార్ జానీ, ప్రధానకార్యదర్శి అనంతరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివయ్య, జిల్లాకబడ్డీ అసోసియేషన్ కమిటీసభ్యులు, క్రీడాకారులు, ఇండియా కోచ్ శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. ఈనెల 8వ తేదీ నుంచి 11వ తారీఖు వరకు హరిద్వార్, ఉత్తరాఖండ్‌లలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో అక్షయ్ పాల్గొనున్నట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రచారం కల్పించాలి**

**గురుకులాల్లో ఆహార నాణ్యతపై తనిఖీలు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రిం చేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాల ను విజయవంతంగా నిర్వహించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతామాసోత్సవం చేపడుతుందని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెం చామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, అన్నిశాఖల సమన్వయముతో ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అధికారులందరితో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ సుధీర్, రవాణాశాఖ అధికారి వెంకట్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రవణ్ ప్రకాష్, వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో అఖిలపక్ష నాయకుల నిరసన

**అంబేద్కర్ దిమ్మెను తొలగించిన వారిపై చర్యలు చేపట్టాలి**

**తలకొండపల్లి జనవరి 4, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ దిమ్మెను తొలగించినందుకు అఖిల పక్షం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జలు ధరించి అధికారులపై చర్యలు చేపట్టాలని నిరసన చేయడం జరిగింది. అంబేద్కర్ విగ్రహాన్ని ఆర్‌ఎంబి, డిఈ, ఏఈ, లను తక్షణమే తొలగించాలని తలకొండపల్లి మండల ప్రజాభిప్రాయం లేకుండానే అంబేద్కర్ దిమ్మెను తొలగించిన ఆర్‌ఎంబి అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు. సుమారుగా ఐదు రోజుల నుంచి హైడ్రామా చేస్తున్న అధికారులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం మరియు వివిధ పార్టీల నాయకులు కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత జోతయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు జోగు రమేష్, అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



కలెక్టర్ వల్లూరి క్రాంతికి పూలమొక్కను అందజేస్తున్న తహసీల్దార్లు

**కంగ్టి, జనవరి 4 ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా టిజిటిఏ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్నిమండలాల రెవిన్యూ అధికారులు తహసీల్దార్లు మర్యాదపూర్వకంగా కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసమావేశంలో రెవిన్యూ అధికారులు, తమ మండలాల్లో ఎదురవుతున్న సమస్యలు రెవిన్యూ పనిలో ఇబ్బందులు, ఉద్యోగులతో సంబంధం ఉన్న వివిధ అంశాలను ప్రస్తావించారు. వాటి పరిష్కరానికి తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. కలెక్టరు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కరానికి కృషిచేస్తానని హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా టిజిటిఏ ప్రెసిడెంట్ హసీనాబేగం(తహసీల్దారు,మొగుడంపల్లి), ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నజీమ్‌ఖాన్ (తహసీల్దార్,కంగ్టి) తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం

**మాడ్గుల, జనవరి 4, ప్రభాతవార్త:** ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల, కళాశాలలకు వసతులు కల్పించడంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ముందుందని మాడ్గులకాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. మాడ్గుల జూనియర్ కళాశాల, ప్రభుత్వపాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, సౌకర్యాల పెంపుకు రూ.10.43కోట్లు మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిగారికి, కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిగారికి మండలప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేండ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో పట్టించుకునేవారు కరువై సర్కారు బడులు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కనీసవసతులు కరువై పేద, మధ్య తరగతివర్గాల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి జడ్.పి.హెచ్.ఎస్, ఎంపిపిఎస్ లలో మా సొంతనిధులతో పాటు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు 25లక్షల రూపాయలు, మన ఊరు మనబడి ద్వారా 50 లక్షలు, వందేమాతరం ఫౌండేషన్ ద్వారా 20 లక్షల రూపాయలతో పాటు పలువురు ఎన్ ఆర్ ఐలు, దాతల సహకారంతో కోటి రూపాయలకు పైగా నిధులతో వివిధ అభివృద్ధి పనులు చెప్పట్టడం జరిగింది. మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ఎంపిపిఎస్‌తో పాటు కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయం, జె.పి.నగర్, పెద్ద మాడ్గుల, నర్సాయపల్లి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో వసతుల కల్పన, అధనపు గదుల నిర్మాణం, మరమ్మత్తు పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి గారు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి గారి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 10కోట్ల 43 లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం హర్షదాయకం. వీటిలో పాఠశాలల్లో వసతుల కల్పనకు 8.43 కోట్లు మంజూరు చేయగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అధనపు గదుల నిర్మాణం, మరమ్మత్తులకు 2కోట్ల రూపాయలు మొత్తంగా10.43 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డిగారికి మాడ్గుల మండల ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము. రాబోవు రోజుల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరుచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కెజిబివి పాఠశాలల్లో ఉన్నత విద్యను బోధించాలి

**కుల్కచర్ల, జనవరి 4, ప్రభాతవార్త:** కెజిబివి, మోడల్ స్కూల్, ఆశ్రమపాఠశాలలో ఉన్నతమైన విద్యను అందించాలని మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, దిశా అడ్వైజరీ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్ అన్నారు. శనివారం కుల్కచర్లమండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలను వారు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఒక్క గురువులకే ఉందని విద్యార్థులు, విద్యార్థినులపట్ల సఖ్యతభావంతో మెలుగుతూ చదువుపట్ల ఇష్టం పెరిగేలా మలుచుకోవాలని వారు సూచించారు. మెనూప్రకారం భోజనవసతి కల్పిస్తున్నారా అని, అవి రుచికరంగా ఉన్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# రైతు పండించిన పంటలకు చట్టబద్ధత కల్పించాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతు రక్షణ సమితి నాయకులు

**సిద్ధిపేట, జనవరి 4, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దులలో వివిధ రాష్ట్రాల రైతులు ధర్నాలు చేయడం నిత్యకృత్యమైనవని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు మారెడ్డి రామలింగారెడ్డి మండిపడ్డారు. రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు న్యాయమైన ధర నిర్ణయించాలని ధరకు చట్ట బద్ధత కల్పించాలని జగ్‌జిత్‌సింగ్ దల్లేవల్లే చేపట్టిన నిరాహార దీక్ష 41వ రోజుకూ చేరుకున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు సమాజంలో గౌరవంగా బ్రతకాలంటే రైతు పండిన పంటలకు చట్ట బద్ధతతో కూడిన న్యాయమైన ధర నిర్ణయించడమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల శ్రమను దోచుకోకుండా రైతులకు సరైన ధరలను అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అన్యాయం చేస్తూ విశ్వాసాన్ని కోల్పోతున్నాయన్నారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ప్రతినిధులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, యాదంరావు, దేవేందర్‌రడెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, భూపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణల మూలంగా ప్రభుత్వపాఠశాలల్లో నాణ్యమైనవిద్య లభిస్తోందని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. వీఫర్‌యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్‌పరిధిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి, మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితభోజనం, యూనిఫామ్, పుస్తకాలు అందించడం జరుగుతుందని, ఈసదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. వీఫర్‌యూ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవాకార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, కొల్లూరు యాదగిరి, వీఫర్‌యూ ఫౌండేషన్ అధ్యక్షులు వినోద్‌కుమార్, సభ్యులు మల్లికార్జున్, ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిది

**సిద్ధిపేట అర్బన్, జనవరి 4, ప్రభాతవార్త:** సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ జిల్లాకేంద్రంలోని పార్టీ క్యాంపుకార్యాలయంలో శనివారం చిన్నకోడూరు మండలం కస్తూరుపల్లి గ్రామానికిచెందిన నర్సయ్యకు రూ.60వేల సిఎం సహాయనిధి చెక్కు అందజేశారు. సిఎం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. పేదలసంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కారుకు అందరూ అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు పూజల గోపికృష్ణ, మహిపాల్‌రెడ్డి, వాహబ్, శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**షాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ఆయిల్ ఫామ్ సాగు చేస్తే లాభాలు అర్థిస్తారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని అప్పల్లిగూడా గ్రామంలో శ్రీరామ్‌రెడ్డి, రిత్విక్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర ఉద్యానశాఖ సహకారంతో మెగా ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటలసాగు యజమానపద్ధతులు ఉపాధిహామీపథకంలో పండ్లతోటల పెంపకం తదితర పథకాలకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, అందుకు సంబంధించిన వివరాలు హార్టికల్చర్ అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం హార్టికల్చర్ అధికారి సురేష్‌రెడ్డి పంటలసాగు విషయమై రైతులకు వివరించారు.

## ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తాం

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**మర్పల్లి, జనవరి 4, ప్రభాతవార్త:** ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని విడతల వారీగా నెరవేరుస్తామని వికారాబాద్ శాసన సభ్యులు అసెంబ్లీ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం మర్పల్లిమండలంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ మఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీచేశారు. తుమ్మలపల్లిగ్రామంలో డ్రైనేజీ, సిసిరోడ్లకు శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని కనీసం జీతాలు ఇవ్వలేనిస్థితికి తీసుకువచ్చారని ఇచ్చినహామీలను నెరవేరుద్దామంటే డబ్బులులేవని, కానీ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చినమాట తప్పదని, అన్ని సంక్షేమపథకాలను విడుదలవారీగా అందిస్తామన్నారు. సాగులో ఉన్న ప్రతిరైతుకు సంకాంత్రికి రైతుభరోసా నిధులు మంజూరు చేస్తామన్నారు. భూమిలేని నిరుపేదలకు 12000రూపాయలను సంక్రాంతినాడు అందజేస్తామన్నారు. మర్పల్లి మండలాభివృద్ధికి సంవత్సర కాలంలో వివిధ అభివృద్ధిపనులకు గాను 104కోట్ల రూపాయలను మంజూరు చేశామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500గృహాలను మంజూరుచేస్తె వికారాబాద్‌కు మాత్రం 12000గృహాలు మంజూరుచేశారని అందరికీ గృహాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఎం.ఆర్.ఓ మునిరొద్దిన్,ఎంపిడీఓ రాజమల్లయ్య, కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు సురేస్ యాదవ్,నాయకులు శంకరయ్య గౌడ్, నర్సింలు,సీనియర్ నాయకులు గొల్ల రాము యాదవ్,బ్లాక్ టూ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రామేశ్వర్, ఖలీమొద్దిన్ మహిళ అధ్యక్షురాలు లక్ష్మి, శేఖర్ యాదవ్, రాజన్న మార్కెట్ కమిటి చైర్మన్ మహెందర్‌రెడ్డి ఉపాధ్యక్షులు మల్లేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు అడుగడుగునా జననీరాజనం

**మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించిన మాజీ ఎంపిపి ప్రియాంక**

**నందిగామ, జనవరి 4, ప్రభాతవార్త:** షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో.. పలు అభివృద్ధి సంక్షేమపనుల శంకుస్థాపన కోసం వచ్చిన పోరాటాల పులిబిడ్డ,ఆదివాసి, గిరిజన, బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన పంచాయతీరాజ్ ,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్కకు నందిగామ మండలం చంద్రాయన్ గూడ వద్ద మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్ నేతృత్వంలో మహిళలు ఘన స్వాగతం పలికారు. చంద్రాంగూడకు మంత్రి చేరుకోగానే మాజీ ఎంపీపీ ప్రియాంక, కొమ్ము పద్మ లు పుష్పగుచ్ఛం ఇచ్చి సాదర పూర్వక ఆహ్వానం పలికారు. అప్పరెడ్డి గూడ, వీర్లపల్లి, వెంకమ్మగూడ, చేగూరు గ్రామాలలో దారి పొడుగునా మహిళలు హారతులిచ్చి జన నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, జిల్లెల్ల రామ్‌రెడ్డి, నాయకులు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, డైరెక్టర్ నరసింహులు, సుధాకర్ రెడ్డి, మంకాల శ్రీశైలం, సీతారాం, అన్వర్ పాషా, వీరేందర్‌గౌడ్, కావలి కృష్ణ, ఎం.అంజన్‌గౌడ్, జట్ట శ్రీశైలం, సాములయ్య, రాయికల్ శ్రీనివాస్, సుక్యనాయక్, పిట్టల రాములు, ఏకుల అంజయ్య, బొమ్మగల్ల నరసింహులు, కేశమోని రామచంద్రి, గుండాల వేణుగోపాల్, విగ్నేష్‌రెడ్డి, జింకల జంగయ్య, నవపేట్ రవీందర్‌గౌడ్, ఎర్రగారి రమేష్, రాజ శేఖర్, రాజు, కె.పాండు, జి.నవీన్‌గౌడ్, దర్శన్, టి.జంగయ్య, కాంగ్రెస్‌నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు




అదుపుతప్పి కిందపడిన మద్యం సీసాల బొలేరో వాహనం

**చిన్నశంకరంపేట, జనవరి 4, ప్రభాతవార్త:** రోడ్డుప్రమాదంలో ఆరుగురికి గాయాలైన సంఘటన మండలపరిధిలోని కొర్విపల్లి శివారులో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. మెదక్ నుండి మందుబాటిళ్లను తీసుకొని నార్సింగ్‌కు బొలేరోవాహనం వెళ్తుంది. కొర్విపల్లి శివారులోకి రాగానే అదుపుతప్పి కిందపడింది. ఆవెనకాలే వస్తున్న ఆటో ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి కిందపడిన బొలేరో వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, బొలేరోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.